# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం, 06 నవంబర్-2025 balagamtv100@gmail.com పేజీలు-4


## రాజన్న ఆలయంలో లక్ష దీపోత్సవం వైభవం..



2లో..

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




3లో..

# వరల్డ్ కప్ స్టార్లతో ప్రధాని మోడీ భేటీ..!



### ట్రోలింగ్ సహా ఆసక్తికర చర్చలు..!

హైదరాబాద్, (నవంబర్-05): ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు.. ఇవాళ ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసానికి మహిళల ప్రపంచ కప్ ఆడిన క్రికెటర్లు వెళ్లారు. వరల్డ్ కప్ టైటిల్ విజయంపై ప్రధాని మోడీ క్రికెటర్లను అభినందించారు. అదే సమయంలో వరుసగా మూడు పరాజయాలు, సోషల్ మీడియాలో ఎదుర్కొన్న ట్రోలింగ్ తర్వాత టోర్నమెంట్‌లో వారి అద్భుతమైన పునరాగమనాన్ని ప్రశంసించారు. దీంతో క్రికెటర్లు కూడా తాము ఎదుర్కొన్న పరిస్థితుల్ని ప్రధానితో పంచుకున్నారు. మరోవైపు మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 2017లో ప్రధానమంత్రిని కలిసిన విషయాన్ని గుర్తుచేసుకుంది. ఆ సమయంలో తాము ట్రోఫీ లేకుండానే కలిసినట్లు గుర్తుచేసుకుంది. ఇప్పుడు తాము ట్రోఫీతో ప్రధాని మోడీని కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. కాబట్టి తాము తరచుగా ప్రధానిని కలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అప్పట్లో ప్రధాని మోడీ తమకు స్ఫూర్తినిచ్చేలా మాట్లాడారని ఓపెనర్ స్మృతీ మంధాన గుర్తుచేసుకున్నారు. దీప్తి శర్మను చూసిన ప్రధాని మోడీ..ఆమె చేతిపై హనుమంతుడి పచ్చబొట్టు గురించి అడిగారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్ బయోలో "జై శ్రీ రామ్" అని రాసిన దాని గురించి చర్చించారు. అది తనకు బలాన్ని ఇస్తుందని దీప్తి తెలిపింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ప్రధాని మోదీని మీరు ఎల్లప్పుడూ వర్తమానంలో ఎలా ఉండగలుగుతున్నారని అడిగారు. దీనికి ప్రధాని మోదీ ఇప్పుడు అది తనకు అలవాటుగా మారిందని అన్నారు. ప్రపంచ కప్ ఫైనల్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతమైన క్యాచ్‌తో ముగించడంపై ప్రధాని స్పందిస్తూ.. ఆ క్యాచ్ పట్టిన వెంటనే, భారత కెప్టెన్ బంతిని తన జేబులో పెట్టుకుందని, బంతి తన వద్దకు రావడం తన అదృష్టమని, ఆమె దానిని తన వద్దే ఉంచుకుందని అన్నారు. అలాగే అమన్‌జోత్ కౌర్ దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ క్యాచ్‌ను డీప్ మిడ్-వికెట్‌లో తడబడి పట్టుకోవడంపై ప్రధాని స్పందిస్తూ.. ఆ క్యాచ్ దాదాపుగా భారత్‌కు ఆటను ఖరారు చేసిందన్నారు. క్యాచ్ పట్టుకునేటప్పుడు మీరు బంతిని చూడాలి, కానీ క్యాచ్ తర్వాత మీరు ట్రోఫీని చూడాలన్నారు. పేసర్ క్రాంతి గౌడ్ తన సోదరుడు ప్రధాని నరేంద్ర మోడీకి పెద్ద అభిమాని అని తెలిపింది. దీంతో ప్రధాని వెంటనే వారిని కలవమని ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా ఉన్న బాలికలకు ఫిట్ ఇండియా సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన క్రికెటర్లను కోరారు. వారి పాఠశాలలను సందర్శించి అక్కడి యువతుల్ని ప్రేరేపించాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ కు సీఎం రేవంత్ గుడ్ న్యూస్..

### నియోజకవర్గంలో 4 వేల ఇళ్లు..



హైదరాబాద్, (నవంబర్-05): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వాన్ని వేగవంతం చేసింది. ఈ మేరకు షేక్ పేట్ డివిజన్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. పారామౌంట్ కాలనీ గేట్-3 నుంచి రోడ్ షో మొదలైంది. గేట్-2, గేట్-1 మీదుగా బృందావన్ కాలనీ వరకు రోడ్ షో సాగింది. అనంతరం ఎంఎస్ అకాడమీ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ ప్రసంగించారు. పదేళ్లుగా జూబ్లీహిల్స్ నియోజక వర్గాన్ని బీఆర్ఎస్‌పట్టించుకోలేదని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు."ఈ ఎన్నికలు సెంటిమెంటా..? లేక డెవలప్ మెంటా..? అనేది ఒక్కసారి ఆలోచన చేయండి. గతంలో పీజేఆర్ కుటుంబసభ్యులను ఏకగ్రీవం చేయాలని కోరితే కేసీఆర్ ఒప్పుకోలేదు. ఇప్పుడు సెంటిమెంట్ తో బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడుగుతున్నారు. బీఆర్ఎస్ నేతలు బెంజ్ కార్లను వదిలేసి ఆటోల్లో తిరుగుతున్నారు. పీజేఆర్ కుటుంబసభ్యులకు క్షమాపణ చెప్పిన తర్వాతే బీఆర్ఎస్ ఓటు అడగాలి. ఎవరు అడగకపోయినా జూబ్లీహిల్స్ కు రూ.4 వందల కోట్ల నిధులు ఇచ్చాం. రాబోయే రోజుల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 వేల ఇళ్లు కట్టే బాధ్యత తీసుకుంటాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మంత్రి అజారుద్దీన్, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా, సేవకులుగా ఉంటారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌ప్రాంతం అభివృద్ధిలో వెనకబడి పోయిందని అన్నారు. జూబ్లీహిల్స్ ను గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అజారుద్దీన్ కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని బీజేపీ మంత్రి కిషన్ రెడ్డి అడుగుతున్నారని.. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశామని సీఎం రేవంత్ అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నవంబర్ 11న జరగనుంది. ఫలితాలు నవంబర్ 14 న వెలువడనున్నాయి.

# 6 లేన్లుగా హైదరాబాద్ విజయవాడ హైవే..

### ● భూసేకరణకు కేంద్రం నోటిఫికేషన్




హైదరాబాద్, (నవంబర్-05): హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా వెళ్లేవారికి గుడ్‌న్యూస్.. నాలుగు లేన్లుగా ఉన్న ఈ రహదారి ఇప్పుడు ఆరు లేన్లుగా మారనుంది. ఈ మేరకు 65వ జాతీయ రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. 269 కిలోమీటర్లు ఉన్న మొత్తం రహదారిలో 229 కి.మీ.ను నాలుగు వరసల నుంచి ఆరు లేన్లకు విస్తరించేందుకు భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది.భూసేకరణకు సంబంధించి తెలం గాణ, ఏపీల్లో అధికారులను నియమిస్తున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందులో యా దాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని 9 గ్రామాలు, నల్గొండ జిల్లా చిట్యాలలో 5, నార్క ట్‌పల్లిలో 5, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2, కేతేప ల్లిలో 4 గ్రామాలు, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలో 4, చివ్వెంలలో 6, కోదాడ మండలంలో 4, మునగాల మండలంలోని 5 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను అక్కడి ఆర్డీవోలకు అప్పగించారు.ఇక ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలంలో 4 గ్రామాలు, కంచికచర్లలో 4, జగ్గయ్యపేటలో 7, పెనుగంచిప్రోలులో 3, ఇబ్రహీంపట్నంలో 12, విజయవాడ రూరల్‌లో 1, విజయవాడ వెస్ట్‌లో 2, విజయవాడ నార్త్ లోని ఒక గ్రామంలో భూసేకరణ బాధ్యతలను అక్కడి జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు.

## దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం..

# నలుగురు తెలంగాణ వాసులు మృతి



కర్ణాటక -నవంబర్ 05 : కర్ణాటక రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బీదర్‌లో కారు, వ్యాను ఢీ కొన్నాయి. ఈ ఘటనలో తెలంగాణ వాసు లు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం డీటీడీసీ కొరియర్ వ్యాను, కారు ఎదురెదురుగా ఢీకొ న్నాయి.ఈ ప్రమాదంలో కారులోప్రయాణిస్తున్న నలు గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరోవ్యక్తి గాయపడ్డారు.మృతులు తెలంగాణ రాష్ట్రం నారాయణఖేడ్ వాసులు నవీన్ (22) (డ్రైవర్), రాజ ప్ప (45), నాగరాజు(48) కాశీనాథ్‌గా గుర్తిం చారు. గాయపడిన ప్రతాప్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దైవ దర్శనానికి వెళ్లి వస్తుం డగా.. ఈ ప్రమాదం జరిగింది. ఘనగాపుర్ దత్తాత్రే య ఆల యాన్ని సందర్శించిన అనంతరం తిరుగుప్ర యాణం లోవీరు ప్రమాదానికిగురయ్యారు. ఈ మేరకు ఘట నపైపోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం..

### కారును తప్పించబోయి డివైడర్‌కు ఢీ



హైదరాబాద్ : రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం జరిగింది. కారును తప్పించబోయి ఓ బస్సు అదుపుతప్పి డివైడర్ ఎక్కి, కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. హైదరాబాద్ శివారు పటాన్‌చెరు సమీపంలో బుధవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ నుం చి ఇస్నాపూర్‌కు బుధవారం ఉదయం బయల్దేరింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో 65వ జాతీయ రహదారిపై గల ఓ హో టల్ ముందు కార్లు ఎక్కువగా నిలవడంతో ఓ కారు ను తప్పించబోయి ఆర్టీసీ బస్సు అదుపు తప్పి డివైడర్ ఎక్కింది. ఈ క్రమంలో డివైడర్ మధ్యలో ఉన్న కరెం ట్ స్తంభాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సు అక్కడే ఆగిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులోని వారంతా సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదంలో డ్యామేజ్ అయిన బస్సును క్రేన్ సా యంతో పక్కకు తీశారు.కాగా, ముత్తంగి ఓఆర్ఆర్ నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహ నాలు యథేచ్ఛగా పార్కింగ్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీని కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హైవేపై వాహనాలు నిలపకుండా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ వారిదే..! తేల్చేసిన చాణక్య సర్వే..!




హైదరాబాద్, (నవంబర్-05): హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి జరుగుతున్న ఉపఎన్నికల్లో గెలుపు కోసం అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ హోరాహోరీ పోరాడుతున్నాయి. ఇక్కడ కాంగ్రెస్ బరిలోకి దింపిన స్థానిక అభ్యర్థి నవీన్ యాదవ్ కు, సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉంటూ చనిపోయిన మాగంటి గోపీనాథ్ భార్య సునీత నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మరోవైపు బీజేపీతో పాటు ఇతర అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీ హిల్స్ గెలుపు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ప్రతిష్టాత్మకంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ లో తాజా పరిస్థి తిని తెలుసుకునేందుకు తెలంగాణ ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో చాణక్య స్ట్రాటజీస్ సంస్థ జూబ్లీహిల్స్ లో ఓటర్ల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రయత్నించింది. ఇక్కడ నిర్వహించిన తాజా సర్వే ఫలితాలను చాణక్య సంస్థ విడుదల చేసింది. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ కంటే విపక్ష బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ముందంజలో ఉన్నట్లు తేలింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పార్టీల పరంగా వచ్చే ఓట్ల శాతం చూసుకుంటే బీఆర్ఎస్ అత్యధికంగా 43 శాతం ఓట్లు దక్కించుకోబోతున్నట్లు తేలింది. రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 38 శాతం ఓట్లను, బీజేపీ 10 శాతం ఓట్లను సాధించబోతున్నట్లు తేలింది. మరో 9 శాతం ఓట్లు అటు, ఇటు మారే అవకాశం కూడా ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. అలాగే ప్రభుత్వంపై ప్రజల్లో అభిప్రాయం చూస్తే.. 29 శాతం మందే బాగుందన్నారు. మరో 63 శాతం బాగోలేదన్నారు. ఇక జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ఫలితాలపై ప్రభావం చూపుతున్న కీలక అంశాలను గమనిస్తే.. కుల సమీకరణాలు, వయసు-రాజకీయ సమీకరణాలు, కాంగ్రెస్ పాలన, బీజేపీ ప్రభావం, ప్రచార ప్రభావం ఇలా పలు విషయాలు ఉన్నాయి. వీటి రీత్యా చూసుకుంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కంటే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు చాణక్య స్ట్రాటజీస్ సంస్థ సర్వే ఫలితాలు చెబుతున్నాయి.

# జూబ్లీహిల్స్ లో టీడీపీ సపోర్టర్స్ ఓట్లు వారికే, అక్కడే అసలు ట్విస్ట్..!!

హైదరాబాద్, (నవంబర్-05): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు హోరాహోరీగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీలు గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సీఎం రేవంత్ ఎలాగైనా ఈ సీటు గెలిచేందుకు మంత్రులను బరి లోకి దించారు. తానే స్వయంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతీ వర్గం ఓట్లు కీలకం అవుతున్నాయి. దీంతో, సామాజిక వర్గాల వారీగా ఆకట్టుకునేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో టీడీపీ.. జనసేన సానుభూతి పరులు ఉన్నారు. వీరి మద్దతు ఎవరికి అనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. ఫలితంలో వీరి నిర్ణయం కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ లో సామాజిక సమీకరణాలు కీలకంగా మారాయి. ప్రధాన పార్టీలు వర్గాల వారీగా ఓటర్లను ఆకట్టుకునేందుకు అన్ని వర్గాల నేతలను ప్రచారంలోకి దించాయి. సామాజిక వర్గాల వారీగా ఓటర్ల వద్దకు నేతలు వెళ్తున్నారు. మద్దతు కోరుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవటంతో.. రేవంత్ కోసం ఆ పార్టీ సానుభూతి పరులు కాంగ్రెస్ కు అండగా నిలిచారు. ఇక, ఇప్పుడు జూబ్లీహిల్స్ లో టీడీపీ సానుభూతి పరుల సంఖ్య ఎక్కువగానే ఉంది. టీడీపీ ప్రస్తుతం ఎన్డీఏలో భాగస్వామిగా ఉంది. అయితే.. ఎక్కడా పార్టీ అధికారికంగా బీజేపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయం వెల్లడించ లేదు. పవన్ మాత్రం బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి వస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక్కడ సెటిలర్లు..సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా అధికంగా ఉండటంతో వీరి ఓట్ల కోసం మూడు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. టీడీపీ సానుభూతి పరులో పాటుగా కమ్మ వర్గానికి చెందిన ఓటర్లు తమకే మద్దతు ఇస్తారని బీజేపీ భావిస్తోంది. అయితే.. రేవంత్ తో ఇప్పటికే కమ్మ వర్గానికి చెందిన పెద్దలు సమావేశం అయ్యారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ కే మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. మైత్రీవనం వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా.. సీఎం రేవంత్ అంగీకరించారు. ఇక.. మాగంటి గోపినాథ్ రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే స్టార్ట్ అయింది. ఆయన ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీలో పనిచేశారు. తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేసిన గోపినాథ్..మొదటిసారి 2014లో టీడీపీ ఎమ్మెల్యేగానే గెలిచారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ..టీడీపీ సానుభూతిపరులు, కమ్మ ఓటర్లు మాగంటి గోపినాథ్‌కు ఆయన వెంటే నడిచారు. ఇప్పుడు అదే మద్దతు తమకు ఉంటుందని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారు. కమ్మ వర్గానికి దాదాపు 22 వేల ఓట్లు ఉన్నాయి. ఇటు రేవంత్ తో భేటీ తరువాత కమ్మ వర్గం పూర్తిగా కాంగ్రెస్ కే మద్దతుగా నిలుస్తుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరపున కమ్మ నేతలతో టచ్‌లోకి వెళ్లారు.

balagamtv100@gmail.com

## వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయల విరాళం అందజేత..

**హైదరాబాద్ వాస్తవ్యులు,TNGO కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ దంపతులు ఉదారత**



**బలగం టీవీ, వేములవాడ:** ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TNGO) కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, మాలతి దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు.బుధవారం రోజున కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం, వారు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్ కి ముత్యాల సత్యనారాయణ గౌడ్ దంపతులు అందించారు.స్వామివారి అన్నదాన కార్యక్రమంలో తమవంతుగా లక్ష రూపాయల విరాళం అందించడం పట్ల దాతలు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం అందించిన దాతలను ఆలయ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ గౌడ్ దంపతుల వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి లక్ష్మీనరసింహస్వామి జాతరలో చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు



**బలగం టీవీ, రుద్రంగి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రమైన వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్, సీనియర్ నాయకులు మాడిశెట్టి ఆనందం, జలగం కిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మరియు మంచే రాజేశం, చెప్యాల గణేష్, కంటే రెడ్డి, ప్రశాంత్, గంగారెడ్డి, నర్సయ్య, నర్సింగ్, మణిదీప్, కొండయ్య, చంద్రయ్య, దేవేందర్, గంగారెడ్డి, నర్సయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ETCAఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..



**బలగం టీవీ, దుబాయ్:** ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ (ETCA) ఆధ్వర్యంలో ఉమాల్ కోయిన్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ - ఎమిరేట్స్ హెల్త్ సర్వీసెస్ సహకారంతో మొదటి విడత మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. నవంబర్ 2, 2025 ఆదివారం రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో 22 మంది ETCA సభ్యులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు.ఈ సేవా కార్యక్రమంలో ETCA అధ్యక్ష్యుడు చీటీ జగదీష్ రావు, ఉపాధ్యక్ష్యుడు శ్రీనివాస్ ఎలిగేటి, సంయుక్త కార్యదర్శి శేఖర్ గౌడ్ గుండవేనితో పాటు సభ్యులు వినోద్ ఆచార్యులు, మౌనిక గుండవేని, మధు కుమార్ పొడపల్లి, రణధీర్ శ్రీరాముల, గణేష్ యానం, సతీష్ గౌడ్ ఆకుల, గణేష్ అట్టిమల్ల, రాజ శేఖర్ తోట, రఘు పార్వతి, రమిత్ అజల్ల, రాకేష్ గౌడ్ పొడేటి, హరి కృష్ణ గెల్లి, బ్రహ్మానంద, శ్రీహర్ష జాగీరపు, సంజీవ్ కుమార్, షఫీఉల్లా అష్రాఫ్, అరవింద్ మరిపెల్లి, శ్రీమాన్ వేముల, విజయ్ రాజేంద్రని పాల్గొన్నారు. తదుపరి శిబిరాలు షార్జా, దుబాయ్‌లలో వచ్చే ఆదివారం షార్జాలో, ఆ తర్వాత ఇదే నెలలో మరో రక్తదాన కార్యక్రమం దుబాయ్‌లో ఉంటుందని ETCA కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ మెగా రక్తదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆసక్తి ఉన్నవారు కాంటాక్ట్ నంబర్లను షార్జా (SHARJAH) కోసం: 055-5159365 -శ్రీనివాస్ రెడ్డి సామ, దుబాయ్ (DUBAI) కోసం: 050-3094021- రఘు ఎలిగేటి లను సంప్రదించవచ్చు ETCA చేపట్టిన ఈ మానవతా కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు.

# చేవెళ్ల బస్సు విషాదం: గుండెల్ని మెలిపెట్టిన కన్నీటి గాథలు!

**"మళ్లీ తిరిగి రాలేని లోకాలకు నా బిడ్డలు గుండెలవిసేలా రోదిస్తున్న అంబికా-ఎల్లయ్య దంపతులు..**





**బలగం టీవీ, రంగారెడ్డి:**రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం (బస్సు-టిప్పర్ ఢీకొన్న ఘటన) అనేక కుటుంబాలలో తీరని విషాదాన్ని, గుండెల్ని కలచివేసే కన్నీటి గాథలను మిగిల్చింది. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కూతుళ్ల మృతిచెందడం, తల్లిదండ్రులను కోల్పోయి చిన్నారులు అనాథలుగా మారడం అందరి హృదయాలను కదిలిస్తోంది.

### ముగ్గురు కూతుళ్లను కోల్పోయిన తండ్రి ఆవేదన

తాండూరుకు చెందిన అంబికా-ఎల్లయ్య దంపతుల ఆవేదన వర్ణనాతీతం. డ్రైవర్ పని చేస్తూ తమ నలుగురు ఆడపిల్లలను ఉన్నతంగా చదివించాలని కలలు కన్న ఆ తండ్రి, ఒక్క పెళ్లి చేసి మిగతా ముగ్గురు కూతుళ్లను (తనూషా, సాయి ప్రియ, నందిని) ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు పంపించారు. ఇంటర్నల్ ఎగ్జామ్స్ కోసం వారు ఉదయం బస్సు ఎక్కి తిరిగిరాని లోకాలకు వెళ్లారు.ముగ్గురు కూతుళ్ల తండ్రి ఎల్లయ్య గౌడ్ మాట్లాడుతూ.. నా ముగ్గురు కూతుళ్లు బాగా చదివి నన్ను సమాజంలో తలెత్తుకునేలాగా చేస్తాం నాయన అని చెప్పి వెళ్లారు. ఇప్పుడు వారే తిరిగి రాలేని లోకాలకు వెళ్లిపోయారు. మంచి ఉద్యోగం వచ్చాక నిన్ను, అమ్మని హైదరాబాద్ తీసుకుపోయి బాగా చూసుకుంటామని చెప్పారు. ముగ్గురు ఒకే బస్సు ఎక్కి మళ్లీ తిరిగి రాలేదు. నేను డ్రైవింగ్ పనికి వెళ్లినప్పుడు, నా బిడ్డల చదువు కోసం చాయ్ కూడా తాగకుండా 10 రూపాయలు ఉంటే పెన్ను, 20 రూపాయలు ఉంటే పుస్తకం కొనొచ్చు అనుకునేవాడిని. నేను పాత చొక్కా వేసుకుంటే నా చిన్నబిడ్డ తిట్టి, కొత్త చొక్కా వేసుకోమని, తల దువ్వి, బొట్టు పెట్టి పంపించేది. మంచి సంబంధం చూసి ఘనంగా పెళ్లి చేద్దాం అనుకున్నాను. కానీ ముగ్గురిని ఒకే పాడె మీద ఎక్కించి, జిల్లేడు చెట్టుతో పెళ్లి చేస్తానని కలలో కూడా అనుకోలేదు అంటూ ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. అనాథలైన చిన్నారుల ఆవేదన..ఈ ఘోర ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన ఇద్దరు చిన్నారుల బాధ మరింత హృదయ విదారకం. వికారాబాద్ జిల్లా, యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు ఈ ప్రమాదంలో మృతిచెందారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.అమ్మకు జ్వరం వచ్చిందని అమ్మమ్మ దగ్గరికి వెళ్లాము. ఆసుపత్రిలో చూపించి వస్తానని అమ్మను తీసుకుని నాన్న వెళ్లాడు. ఉదయం పది గంటలకు అమ్మ, నాన్న ఇద్దరు చనిపోయారని వార్త వచ్చింది. అమ్మ, నాన్న చనిపోయారని బంధువులంతా ఇంటికి వస్తున్నారు. రెండు రోజులైతే ఎవరూ ఉండరు. ఎంత కష్టమైనా కూలి పనికి పోయి, నా చెల్లెను బాగా చదివించుకుం టానని కన్నీళ్లు కారుస్తూ ఆ బాలిక చెప్పిన మాటలు విన్న గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు.

## రాజన్న ఆలయంలో లక్ష దీపోత్సవం వైభవం..



### కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ

**బలగం టీవీ, వేములవాడ:**
దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక మాస కార్యక్రమాలలో భాగంగా, బుధవారం రోజున భీమేశ్వర ఆలయం మరియు భీమేశ్వర సదన్ పరిసర ప్రాంతాలలో సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష దీపాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు అధికారులు వాయనం, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు మరియు స్వామివారి ఫోటోలను అందజేశారు. ఈ కార్తీక దీపోత్సవం భక్తులకు కనువిందుగా, ఆధ్యాత్మికతను పెంపొందించేలా జరిగింది.




## వేములవాడలో లక్ష దీపోత్సవం వైభవం..

**లగం టీవీ, వేములవాడ:**
కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడలో కార్తీక దీపోత్సవం బుధవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా, వేములవాడ భీమేశ్వర ఆలయం మరియు భీమేశ్వర సదన్ ప్రాంగణాలలో సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ దివ్యమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, దీపోత్సవాన్ని ప్రారంభించారు.ఈ ఉత్సవంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో పాటు, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, మరియు పలువురు అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో బ్రెజిలియన్ మోడల్

**కొత్త బాంబు పేల్చిన రాహుల్!**



ఎన్నికలలో జరిగిన అవకతవకలు, ఓట్ల చోరీ అంశంపై ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్‌గాంధీ 'హెచ్-ఫైల్స్ ' పేరుతో కొత్త బాంబు పేల్చారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల మోసం జరిగిందని.. మొత్తం 2 కోట్ల ఓటర్లు ఉండగా.. 25 లక్షల ఓట్లు చోరీ అయ్యాయని ఆయన ఆరోపించారు. అంటే హర్యానాలోని ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ అని ఆయన వివరించారు. అన్ని ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్ విజయాన్ని అంచనా వేసినా.. ఫలితాల్లో బీజేపీ గెలిచిందని, దీని వెనుక కుట్ర ఉందని ఆరోపణలు చేశారు. ఫలితాలు రాకముందే బీజేపీ నేత, సీఎం నాయబ్ సింగ్ సైనీ ఏర్పాట్లు జరిగాయని.. బీజేపీ గెలుస్తుందని నవ్వుతూ మీడియాకు చెప్పిన వీడియోను రాహుల్ గాంధీ ప్రదర్శించారు. ఈ ఏర్పాట్లు ఏంటంటూ ఆయన ప్రశ్నించారు. హర్యానా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పోస్టల్ బ్యాలెట్ రిజల్ట్ పోలింగ్ బూత్‌ల ఫలితానికి వ్యతిరేకంగా వచ్చిందని అన్నారు. కేవలం 22,779 ఓట్ల తేడాతో కాంగ్రెస్ ఓడిపోయిందని, ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ప్లాన్ అని అన్నారు. బ్రెజిలియన్ మోడల్ ఫోటోతో మోసం.. 22 చోట్ల ఒకే ఫోటో ఓట్ల మోసానికి సంబంధించి రాహుల్ గాంధీ ఓ ఉదాహరణను ఉదహరించారు. హర్యానా ఓటర్ల జాబితాలో ఒక మహిళ ఫోటో 22 ఎంట్రీలలో కనిపించింది. ఆ ఫోటో ఒక బ్రెజిలియన్ మోడల్‌ది అని, అది ఉచితంగా లభించే స్టాక్ ఫోటో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేయబడినదని ఆయన వివరించారు. ఆ మహిళ ఫోటో స్వీటీ, సీమా, సరస్వతి వంటి వివిధ పేర్లతో 10 వేర్వేరు బూత్‌లలో కనిపించిందని రాహుల్ గాంధీ ఫోటోలు, పేర్లతో సహా ప్రదర్శించారు. మరొక అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే మహిళ ఫోటోతో 100 ఓటరు ఐడీలు ఉన్నాయని.. దీని వల్ల బీజేపీ మద్దతుదారులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఓటు వేయడానికి వీలు కలుగుతుందని ఆరోపించారు. అయితే రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ, ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించాయి.

## కాంగ్రెస్ ఫ్లెక్సీల్లో నవీన్‌యాదవ్ ఫొటో మాయం




**బంజారాహిల్స్, నవంబర్ 5:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షోకు స్వాగతం పలుకుతూ షేక్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఫొటో లేకపోవడం కలకలం రేపింది.స్థానిక నేతలు ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు వివేక్, అజారుద్దీన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు ఇతర నేతలందరి ఫొటోలు వేయగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఫొటో లేకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో కాంగ్రెస్ అభ్యర్థి వర్గానికి చెందిన నాయకులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. పార్టీ నేతల్లో ఉన్న అసంతృప్తిని, గ్రూపులను ఈ ఫ్లెక్సీ వ్యవహారం బయటపెట్టినట్లయిందని సొంత పార్టీ నేతలు గుసగుసలాడుతున్నారు.

## ఓటమి భయంతో రేవంత్ అసహనం

- సీఎంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం
- అయోమయంలో సీఎం రేవంత్ : తక్కళ్లపల్లి రవీందర్‌రావు



**హైదరాబాద్, (నవంబర్-05):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని గ్రహించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అసహనంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో బుధవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీరాంనగర్‌లో రోడ్‌షోలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన అభ్యంతరకర వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని మండిపడ్డారు. రెండేండ్లుగా మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. హైదరాబాద్ నగరంలో తిష్టవేసిన సమస్యలను తీర్చలేకపోయారని విమర్శించారు.

# ఎస్‌ఎల్‌బీసీపై రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలు

## నిప్పులు చెరిగిన నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 5: ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవం త్‌కు నీటి విలువ, నోటి విలువ తెలియదు అని ధ్వజమెత్తారు. తెలం గాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడి యాతో మాట్లాడారు. కేసీఆర్ అపాయిం ట్‌మెంట్ ఇవ్వలేదని ఒకరు, పదవి ఇవ్వలేదని ఒకరు విష ప్రచారం చేశా రు. కేసీఆర్‌ను పనికట్టుకుని స్వయం ప్రకటిత మేధావులు బద్నాం చేశారు. ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తిట్టారు. నీళ్ల మంత్రికి నల్గొండ తప్ప ఏం తెలియదు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. 1982లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ నంబర్ 306 ద్వారా శ్రీశైలం జలాలపై సర్వే చేయాలని చెప్పింది. 1994లోనే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. 2014 వరకు ఎందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్‌ను తిట్టడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుగా లేదా..? కుడి కాలువ టన్నెల్ జీఓ 110 ద్వారా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ నీళ్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బయటకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు, రాష్ట్రం పరువు తీస్తున్నారు. పాలమూరు -రంగారెడ్డిపై 190 కేసులు వేశారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రైతులు పత్తిని తగలబెడుతున్నారు. వరి ధాన్యం తడిసిపోయింది. అవేమీ పట్టించుకోకుండా కాంగ్రెస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ప్రచారం చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ఓటమి ఖాయం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాన్న ఆశయాలు కొనసాగాలంటే.. సునీతమ్మను గెలిపించండి

## ఇంటింటి ప్రచారంలో మాగంటి కుమార్తెలు



హైదరాబాద్ నవంబర్ 5:: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యు లుగా భావించిన తమ తండ్రి, దివంగత మాగంటి గోపీనాథ్ ఆశయాలను పూర్తిచేసేందుకు తమ తల్లి మాగంటి సునీతాగోపీనాథ్‌కు ఓటేసి గెలిపించాలంటూ కుమార్తెలు మాగంటి అక్షర, దిశిర ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వెంగళ్‌రావునగర్, రహ్మత్‌నగర్ డివిజన్ల పరిధిలో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో తమ తండ్రి చేసిన అభివృద్ధితో పాటు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ఆయన చూపినబాటలోనే తమ తల్లి సునీతా గోపీనాథ్ ప్రయనిస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు పావనీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయనో గొప్ప క్రీడాకారుడు.. కానీ క్రీడా మంత్రిగా అనర్హుడు : రాకేశ్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 5: : ఆయనో గొప్ప క్రీడాకారుడు.. కానీ క్రీడా మంత్రిగా అనర్హుడు అని మంత్రి అజారుద్దీన్‌కు కేటాయించిన శాఖను ఉద్దేశించి బీఆర్ ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎందుకంటే ఆయన మైనార్టీ, ఆ మైనార్టీ ఓట్ల కోసమే ఆయనను మంత్రివర్గం లోకి తీసుకు న్నారు కాబట్టి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కేవలం రాజకీయాలే చేస్తుంది తప్ప అభివృద్ధి కాదనీ ఈ చర్యతో అర్థం చేసుకోవాలి. జూబ్లీహిల్స్ ' చెయ్యి' జారిపోతుంది. కాబట్టి, అర్జంట్‌గా అజారుద్దీన్ గుర్తొచ్చాడు, ఆయన మంత్రి అయ్యాడు. ఎన్నికల కోడ్ ఉండగా ఆయనకు మంత్రి పదవి ఎలా ఇస్తారని అందరూ ప్రశ్నిస్తుంటే, అజారుద్దీన్ ఒక గొప్ప క్రీడా కారుడు ఆయనకు మంత్రి పదవి ఇస్తుంటే అడ్డు పడుతున్నారు అని కాంగ్రెస్ నాయకులు చాలా బాధపడ్డట్టు మొసలి కన్నీరు కార్చారు. కానీ, పాపం ఆయన మతాన్ని అడ్డం పెట్టుకొని ఓట్లు కొల్లగొట్టడం కోసమే అని ఇప్పుడు స్పష్టమైంది అని రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఒకవేళ కాంగ్రెస్ నిజంగా అభివృద్ధి కోసమో, అజారుద్దీన్ అనుభవం, సేవలు ప్రభుత్వానికి అవసరం అనుకుంటే ఆయన మైనారిటీ సంక్షేమం కంటే రాష్ట్రంలో క్రీడల ఉన్నతికి, యువజన సర్వీస్‌లకు సరైన వ్యక్తి అనేది ఎల్‌కేజీ పిల్లగాడిని అడిగినా చెప్తారు. మీరు ఎంత పెద్ద క్రికెటర్‌ను తెచ్చినా హైదరాబాద్ నగరం జూబ్లీహిల్స్ స్టేడియం బీఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన పిచ్. మీరు అజారుద్దీన్‌ను తెచ్చినా, హర్భజన్ సింగ్‌ను తెచ్చినా డక్కవుట్ అవ్వడం ఖాయం. డిపాజిట్‌లు గల్లంతవడం కూడా ఖాయం అని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక బలవన్మరణం

## మహబూబాబాద్ జిల్లా భద్రుతండాలో విషాదం



పెద్దవంగర, నవంబర్ 5: దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకు న్నాడు. ఈ విషాదకర ఘటన మహబూ బాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో చోటుచేసు కున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పెద్దవంగర మండలం పోచారం గ్రామ శివా రులోని భద్రుతండాకు చెందిన ధరావత్ సోమా ని (42) తనకున్న మూడు ఎకరాలను ఆర్థిక ఇబ్బ ందులతో గతంలోనే ఎకరం అమ్మాడు. మిగిలిన రెండు ఎకరాల్లో వరి, పత్తి, మక్కజొన్న సాగు చేశాడు. సరైన దిగుబడి రాలేదు. దీనికి తోడు ఇటీవల కూతురు వివాహం చేయడంతో దాదాపు రూ. 10 లక్షల వరకు అప్పులయ్యాయి. ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో తీవ్రమనస్తాపం చెందిన ఆయన సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్సపొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందాడు. సోమాని కొడుకు ధరావత్ వేణు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

- హైదరాబాద్ లో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు




హైదరాబాద్ : దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇం డియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూ జే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సం ఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసం తాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కి ంగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమ య్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవ త్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటా లను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూ టాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలుకలిగి జర్నలిస్టుల సమస్యలపై అంత ర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయా లి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలి స్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అ న్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌక ర్యంకల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యం గా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపు నిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్, నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# "తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి"





హైదరాబాద్, (నవంబర్-05): జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీని సందర్శించి.. నిరుద్యోగులతో మాట్లాడారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "నిరుద్యోగు లను నమ్మించి మోసం చేశారు. అనేక వాగ్దానాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు అని కవిత మండిపడ్డారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి.. దాని ప్రకారం నియామకాలు జరపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 లో అనేక తప్పులు చేశారని.. తెలుగు, ఉర్దూ మీడి యం అభ్యర్థులకు అన్యాయం చేశారని తెలిపారు. అలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని లైబ్రరీలలో మిడ్ డే మీల్స్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. " నిరుద్యోగుల ను నమ్మించి మోసం చేశారు. అనేక వాగ్దానాలు, జాబ్ క్యాలెం డర్ అని చెప్పి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. దాని ప్రకారం నియామకాలు జరపా లి. కాంగ్రెస్ పార్టీ వాళ్లు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారు. జాబ్ క్యాలెండర్ ఇస్తాం. మీరు ఉద్యోగాలకు ప్రిపేర్ అవ్వండి అని చెప్పారు. కానీ అధికారం లోకి వచ్చాక ఒక్కటంటే ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలనే చేపడుతు న్నారు" అని కవిత మండిపడ్డారు. "ఇవ్వాళ ఆదిలాబాద్ లో లైబ్రరీ కి వచ్చి చూస్తే చాలా మంది పిల్లలు చదువుకుంటు న్నారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం వారంతా ప్రిపేర్ అవుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తదో అర్థం కాని పరిస్థితి ఉంది. ఏ అనిశ్చితి ఉందని చెప్పి మీరు అధికారంలోకి వచ్చారో..ఇప్పుడు అదే అనిశ్చితిని కొనసాగిస్తున్నారు. తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. సీరియస్ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి దాని ప్రకారం కచ్చితంగా ఉద్యోగాలు భర్తీ చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు. "మొన్నటి గ్రూప్-1 లో అనేక తప్పులు చేశారు. తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం చేశారు. అలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాలు, మేము అందరం మీకు సహకరిస్తాం. విద్యార్థులకు మేలు చేయండి. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి కి ఇక్కడే మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే వారికి మేలు చేసినట్లు అవుతుంది. గతంలో మేము నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని లైబ్రరీలలో మిడ్ డే మీల్స్ పెట్టాలి. లైబ్రరీలో కరెంట్ పోతే గంటలు గంటలు పోతోంది. కనీసం జనరేటర్ అయిన ఏర్పాటు చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతి, యువకులను నమ్మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని కవిత మండిపడ్డారు. వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్..!



హైదరాబాద్-నవంబర్ 05 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిపై, కాంగ్రెస్ అభివృద్ధికి చర్చకు సిద్ధమా..? జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ సెంటర్, అసెంబ్లీ, గాంధీభవన్ ఎక్కడికి రమ్మన్నా వస్తామని చర్చకు సిద్ధమా ? అంటూ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రగతి నివేదికను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఓటమి భయంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు రేవంత్ సిద్ధమా? అంటూ ఆయన సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కొత్తగా ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టిందని.. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో 3వేల నుంచి 7.5 వేల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరిగిందని.. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ. 12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ. 5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ. 1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్‌డీపీ కింద రూ. 333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ. 900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. కోవిడ్‌లో రూ. 14కోట్లతో వ్యాక్సిన్లు వేశామని, బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్యాన్ని చేరువ చేశామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ. కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ. 600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు
- ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి






హైదరాబాద్ : కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యాచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్య క్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్న లిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇంటి స్థలం పొందకుం డానే చాలా మంది చనిపో తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలు వురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటా యింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరా రు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమ ర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చరిత్రకు నాంది పలికిన బాహుబలి




టాలీవుడ్ స్థాయిని ప్రపంచానికి చాటిచెప్పటిన మాగ్నమ్ ఓపస్ చిత్రం 'బాహుబలి'. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి విజన్ నుంచి వచ్చిన ఈ ప్రెస్టీజియస్ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డుల మోత మోగించింది. ప్రభాస్, రానా దగ్గుబాటి, రమ్యకృష్ణ, అనుష్క శెట్టి, తమన్నా తదితరులు నటించిన ఈ సినిమా ఇండియన్ సినిమా స్థాయిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పింది. ఆ తర్వాత వచ్చిన బాహుబలి 2 రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.ఇక ఇటీవల ఈ రెండు సినిమాలను ఒకే సినిమాగా రీ-కట్ చేసి 'బాహుబలి ది ఎపిక్' అనే పేరుతో రిలీజ్ చేశారు. బాహుబలి చిత్రానికి ఉన్న క్రేజ్ ఎలాంటిదో ఈ చిత్రం మరోసారి రుజువు చేసింది. ఇక ఇప్పుడు మరో కొత్త అధ్యయనానికి బాహుబలి తెరలేపాడు. బాహుబలి చిత్రాన్ని కామిక్ సిరీస్‌గా తీసుకురాబోతున్నట్లు చిత్ర నిర్మాతలు గతంలో వెల్లడించారు.ఇప్పుడు దానికి సంబంధిం చిన టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో బాహుబలి దేవేంద్రుడి మధ్య యుద్ధం మొదలైందనే కాన్సెప్ట్ మనకు చూపెట్టారు. దేవ-అసుర మధ్య జరిగే సంగ్రామంలో బాహుబలికి ఎలాంటి సంబంధం ఉందో తెలియాలంటే ఈ చిత్రాన్ని చూడాల్సిందే. ఇక ఈ 'బాహుబలి ది ఎటర్నెల్ వార్ పార్ట్ 1'ను ఇషాన్ శుక్లా డైరెక్ట్ చేస్తుండగా రాజమౌళి ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు.

# 'స్పిరిట్' పై లేటెస్ట్ అప్డేట్..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నాడు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాలను రెడీ చేస్తున్న ప్రభాస్, తన నెక్స్ట్ చిత్రాన్ని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నాడు. ఈ సినిమాకు'స్పిరిట్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఇక ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు.అయితే, ఈ చిత్రాన్ని మంగళవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ పూజా కార్యక్రమం తర్వాత ప్రభాస్‌కు సంబంధించి ఓ ఫోటోషూట్ కూడా జరిగిందని.. ఆయన లుక్‌ని కూడా మేకర్స్ లాక్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ తన వెయిట్ తగ్గించుకున్నారు.ఇక ఈ చిత్ర షూటింగ్ ఫిబ్రవరి 2026 నుంచి నిర్విరామంగా జరగబోతుందని తెలుస్తోంది. త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో కొరియన్ నటుడు డాన్ లీ విలన్‌గా నటించనున్నాడని తెలుస్తోంది.

# యూరప్ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్న



ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్, యూరప్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నాడట. యూరప్ లో హీరో పై యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నారు. అన్నట్టు యాక్షన్ సీన్స్ తో పాటు ఓ సాంగ్ ను కూడా షూట్ చేస్తారని తెలుస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ డ్యూయెల్ పాత్రలో నటిస్తున్నాడు. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే రెండో పాత్ర తాలూకు సీన్స్ నే ఈ షెడ్యూల్ లో తీస్తారట.ఐతే, 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'శివ' 4K ట్రైలర్.. సరికొత్త హంగులతో టాలీవుడ్ గేమ్ ఛేంజర్!

రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన క్లాసిక్ చిత్రం 'శివ' టాలీవుడ్ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. యాక్షన్, రియలిజం, టెక్నికల్ ఎక్సలెన్స్‌తో 1989లో విడుదలైన ఈ సినిమా, అప్పటి తెలుగు సినిమాల పంథాను పూర్తిగా మార్చేసింది. ఈ లెజెండరీ ఫిల్మ్ ఇప్పుడు 4K డాల్బీ అట్మాస్ వెర్షన్‌లో నవంబర్ 14న థియేటర్లలో తిరిగి విడుదల కానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఏళ్ల సంబరాలలో భాగంగా ఈ చిత్రాన్ని గ్రాండ్ రి-రిలీజ్ చేస్తున్నారు.ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ రీ-రిలీజ్ ట్రైలర్‌లో మెగాస్టార్ చిరంజీవి, ఎస్.ఎస్. రాజమౌళి, ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మణిరత్నం, నాగ్ అశ్విన్, శేఖర్ కమ్ముల వంటి సినీ ప్రముఖులు 'శివ' చూపిన ప్రభావం గురించి తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ ట్రైలర్ మళ్లీ ఆ రోజుల్లోని ఉత్సాహాన్ని, ఉత్కంఠను గుర్తు చేసింది.నాగార్జున అద్భుతమైన నటన, వర్మ క్రియేటివిటీ, ఇళయరాజా సంగీతం అన్నీ కలసి ఈ చిత్రాన్ని కల్ట్ క్లాసిక్‌గా నిలిపాయి. ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో డాల్బీ అట్మాస్‌లో రీ-మాస్టర్ చేసిన సౌండ్, మెరుగైన విజువల్ క్వాలిటీతో ఈ చిత్రం కొత్తతరం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.




# చికిరి అంటే ఏమిటో చెప్పబోతున్న బుచ్చిబాబు..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'పెద్ది' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'చికిరి' అనే ఫస్ట్ సింగిల్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయింది. అసలు ఈ 'చికిరి' అంటే ఏమిటి..? అనే విషయాన్ని నవంబర్ 5న ఉదయం 11.07 గంటలకు ప్రపంచానికి తెలుస్తుంది అంటూ మేకర్స్ ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం తో ఈ మూవీ మ్యూజిక్ ఎలాంటి మ్యాజిక్ చేయనుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.ఈ సినిమాలో రామ్ చరణ్ మాస్ లుక్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయనున్నాడు. ఇక ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.



# వన్డే ప్రపంచకప్ విజయంతో పెరిగిన మహిళా క్రికెటర్ల క్రేజ్..






## 100% పెరిగిన జెమీమా బ్రాండ్ వాల్యూ

వన్డే ప్రపంచకప్‌లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. ఎట్టకేలకు వన్డే వరల్డ్ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్ల క్రేజ్ అమాంతం పెరిగింది. జెమీమా రోడ్రిగ్స్ స్మృతి మంధాన హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలి వర్మ సహా పలువురి సోషల్ మీడియా ఖాతాల్లో ఫాలోవర్ల సంఖ్య రెట్టింపైంది. అంతేకాదు, వారి బ్రాండ్ వాల్యూ కూడా అమాంతం పెరిగింది. మహిళా క్రికెటర్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్ఫీజులు 25 శాతం నుంచి 100 శాతానికి పెరిగాయి. కొత్త ఎండార్స్‌మెంట్లే కాకుండా.. పాత వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఫీజులు 25 నుంచి 30 శాతం వరకూ పెరిగినట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ వాల్యూ 100 శాతం పెరిగినట్లు సమాచారం. జెమీమా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజుగా ఇప్పటి వరకూ రూ.75 లక్షల వరకూ తీసుకుంటుండగా.. దాని విలువ ఇప్పుడు రూ.1.5 కోట్లకు చేరింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం దాదాపు 10 నుంచి 12 బ్రాండ్లు తమను సంప్రదించినట్లు జేఎస్‌డబ్ల్యూ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కరణ్ యాదవ్ తెలిపారు.ఇక దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఇప్పటికే రెక్సోనా డియోడ్రెంట్, నైక్, హ్యుందయ్, హెర్బాలైఫ్, ఎస్బీఐ, గల్ఫ్ ఆయిల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి దాదాపు 16 బ్రాండ్‌లకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో బ్రాండ్‌కు ఆమె రూ.1.5-2 కోట్ల వరకూ సంపాదిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' ఆల్బమ్ పై ఇంట్రెస్టింగ్ టాక్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా శ్రీలీల ఇంకా రాశి ఖన్నా హీరోయిన్స్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ కోసం అందరికీ తెలిసిందే. ఓజి లాంటి సాలిడ్ ప్రాజెక్ట్ తర్వాత రాబోతున్న ఈ సినిమాపై మాస్ లో మరింత హైప్ ఉంది. అయితే ఆల్రెడీ ఈ ఏడాదికి ముగింపుగా ఫస్ట్ సింగిల్ కూడా వస్తుంది అని టాక్ ఉంది.ఇలా లేటెస్ట్ గా ఉస్తాద్ భగత్ సింగ్ ఆల్బమ్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. దీని ప్రకారం దేవిశ్రీప్రసాద్ మొత్తం 4 సూపర్ హిట్ సాంగ్స్ అందించినట్లు తెలుస్తోంది. నాలుగు పాటలే అంటే ఒకింత తక్కువే కానీ ఫుల్ క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. దేవిశ్రీప్రసాద్ అంటే బిట్ సాంగ్స్ కూడా తప్పనిసరిగా ఉంటాయి. మరి ఉస్తాద్ ఎలాంటి ట్రీట్ అందిస్తాడో చూడాలి.



# ప్రభాస్ కెరీర్ లోనే ప్రత్యేకం అట !

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్ లో భారీ అంచ నాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శక త్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఐతే, ఇప్పటి వరకూ ప్రభాస్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతు ందని..ఈ సినిమా ప్రభాస్ కెరీర్ లోనే ప్రత్యేకంగా నిలిచిపోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ లో ప్రభాస్ సీన్స్ చాలా వైల్డ్ గా ఉంటా యని తెలుస్తోంది.ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ తో సందీప్ రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ చిత్రాన్ని టి-సిరీస్ భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించ నున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది. ఈ సినిమా పై ప్రభాస్ ఫ్యాన్స్ భారీ హోప్స్ పెట్టుకున్నారు.

